'బాబు' బెయిల్ సంతోషం : పురంధేశ్వరి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మధ్యంతర బెయిల్ రావడం సంతోషమని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయానికి రాత్రి 7 గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బాబు కేసు విషయాన్ని తప్పు బట్టడం లేదని, అరెస్టు చేసిన విధానాన్ని మొదటినుంచి ఖండిస్తూనే ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాల పర్యటనలో భాగంగా తొలుత శ్రీవారి చెంత తన పర్యటనను ప్రారంభించుకునేందుకు తిరుపతికి వచ్చినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తిరుపతి జిల్లాకు పెద్దపీట వేసిందని, అనేక కేంద్రీయ విద్యాసంస్థలను ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. రూ.1800 కోట్లతో ఈ జిల్లాలో జాతీయ రహదారులను చేపట్టిందని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఏమాత్రం లేదన్నారు. తాము ఇచ్చిన కేంద్ర నిధులతో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లను ఒక్కటి కూడా చేపట్టలేదన్నారు. ఆమెతో పాటు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఉన్నారు.

దిష్టి 'శిలా'ఫలకాలు

టిడిపి హయాంలో వేసిన శిలాఫలకం ఐదేళ్లుగా దిష్టిబొమ్మలా...

- పట్టించుకోని అధికార పాలకులు
- పునాదులకే పరిమితమైన అభివృద్ధి

మండలంలో శిలాఫలకాలు పాలకులను చూసి వెక్కిరిస్తున్నాయి.. గత పాలకులు పోయి నూతన పాలకులు వచ్చి వారి పదవీకాలమూ ముగియనుంది. నేతల మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప, నిర్మాణాలు పునాదులు దాటలేదన్న విమర్శలున్నాయి. గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన అమరనాథ్‌రెడ్డి మండల నేతల ఒత్తిడి మేరకు మండలానికి విరివిగా పనులు మంజూరు చేయించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అయితే ఎన్నికల కోడ్ అప్పట్లో అమల్లోకి రావడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. ఆ తరువాత రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయితే గత టిడిపి హయాంలో శంకుస్థాపనలతో తమకు సంబంధం లేదన్న విధంగా నాలుగున్నరేళ్ల పాలన గడిచింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో ఎంఎల్ఎ వెంకటేగౌడ ఆ శంకుస్థాపనల వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం, కొత్తగా అభివృద్ధి చేయకపోవడమూ విమర్శలకు తావిస్తోంది. (ప్రజాశక్తి - వి.కోట)

పునాదులు దాటని భవనాలు

ప్రజా అవసరాలు, అన్ని వర్గాల సౌకర్యం కోసం అభివద్ధి పనులకు గత టిడిపి హయాంలో శిలాఫలకాలు వేసి కొన్ని పనులు ప్రారంభించారు. ముఖ్యంగా దళిత వర్గాల పోరాటాల ఫలితంగా అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్థలాన్ని కేటాయించి పనులు ప్రారంభించారు. పునాదుల వరకు పనులు జరిగి అర్థాంతరంగా పనులు ఆగిపోయాయి. ఈ విషయంగా దళిత సంఘాలు పలుమార్లు నేతలను నిలదీసినా ఫలితం లేక వివిధ కారణాలతో పనులు ఆగిపోయాయి ఈ సంఘటనతో కొంతకాలంగా వివిధ దళిత సంఘాలు పలు సమావేశాలకు జాతీయ నాయకుల జన్మదిన వేడుకలు, వర్ధంతులను జరుపుకునేందుకు స్థలాలు లేక రోడ్లపైనే నిర్వహించుకునే దుస్థితి ఏర్పడింది. అంబేద్కర్ భవనం కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది దళితులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలలోని పేద, మధ్యతరగతి మైనార్టీ ల సౌకర్యం కోసం కేటాయించిన షాదీ మహల్ నిర్మాణం పనులు కూడా పునాదులకే పరిమితమయ్యాయి. దీంతో మైనార్టీలు అధికంగా ఉన్న మండలంలో, పేదల పెళ్లిళ్లు ఇతర కార్యక్రమాల అవసరాల కోసం బయట ప్రాంతాల్లో వేలాది రూపాయలు ఖర్చు చేయలేక అవస్థలు పడుతున్నారు. అధికారులు పాలకులు షాది మహల్ నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంతో నేతల తీరుపట్ల మైనార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో చేపట్టిన మినీ స్టేడియం పనులు పునాదులకే పరిమితమయ్యాయి. పాలకులు క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని , క్రీడాకారులకు అన్ని వసతులతో కూడిన క్రీడా మైదానాలు అందుబాటులోకి తీసుకొస్తామన్న హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని యువత ఆవేదన వ్యక్తం చేస్తోంది. మండల రైతులు పండించిన పంటలను ధరలు లేనప్పుడు నిల్వ ఉంచుకుని మంచి ధరలు వచ్చినప్పుడు అమ్ముకునే ఉద్దేశంతో గేస్తింపల్లి సమీపంలో ఐ ఆర్డి ఎఫ్ నిధులు రు.5 కోట్ల అంచనా తో చేపట్టిన శీతల గిడ్డంగి నిర్మాణం పనులు పునాదులకే పరిమితమైంది. పంటల సాగుకు లక్షల రూపాయలు పెట్టుబడును ఎరువులు కూలీల తో అవస్థలు పడుతున్న రైతులు దిగుబడుల సమయంలో ధరలు లేక నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. వీటి నుండి బయట పడేందుకు రైతులకు అందివచ్చిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం సకాలంలో అందుబాటులోకి రాకపోవడంతో మండల పరిధిలోని రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. బీసీలకు పెద్దపీట వేసేది తామే అంటూ పోటీలు పడే అధికార ప్రతిపక్ష పార్టీలు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన బీసీ భవనం నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ నిధులు విడుదల్లో జాప్యం కావడం వల్ల మిగిలిన పనులు గుత్తేదారులు పూర్తి చేయక ప్రారంభానికి నోచుకోలేకపోయింది. వీటితోపాటు గతంలో ఎన్నికలకు ముందు మండలానికి మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రాజకీయ గ్రహణం పట్టుకుంది. దినదినానికి విద్య పరంగా దూసుకుపోతున్న వీకోట మండలం ఉన్నత చదువులకు దూర ప్రాంతాలకు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో వేలాది మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేక అర్థాంతరంగా చదువులకు స్వస్తి చెబుతున్నారు. 15 కోట్ల రూపాయల అంచనాతో మంజూరైన మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో మైనార్టీ బాలికలు ఉన్నత విద్య చదువుకునేందుకు అవకాశం లేక పోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు వెయ్యి మంది బాలికలు చదువుకునే లక్ష్యంతో చేపట్టిన ఈ పాఠశాల నిర్మాణ పనులు ఆగిపోవడం పట్ల మైనార్టీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

మొక్కులు తీర్చి... టపాసులు పేల్చి..!

టిడిపి శ్రేణుల్లో ఆనందం
త్వరలోనే శ్రీవారిని దర్శించుకోనున్న చంద్రబాబు కుటుంబం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, యంత్రాంగం

రాజమండ్రి సెంట్రల్ జైల్లో 52 రోజులు గడిపిన చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై మంగళవారం బయటకొచ్చారు. ఈ నేపథ్యంలో త్వరలోనే చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుమలకు రానున్నారు. బుధవారం తిరుమలకు వస్తారని చర్చ నడిచినా, ఆరోగ్యం సహకరించని కారణంగా ప్రస్తుతానికి పర్యటన వాయిదా పడినట్లు తెలుస్తోంది. దీంతో చిత్తూరు, తిరుపతి జిల్లావ్యాప్తంగా టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. తిరుపతిలో అలిపిరి పాదాల మండపం వద్ద టిడిపి, జనసేన నాయకులు సంయుక్తంగా కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. రాక్షస పాలనకు చరమగీతం పాడాలని టిడిపి మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ, జనసేన రాష్ట్ర నాయకులు పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. నిజం గెలవాలంటూ చంద్రబాబు సతీమణి భువనేశ్వరి చేసిన పోరాటం సఫలీకతమైందన్నారు. ఎస్వీయూలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనందగౌడ్, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్‌రాయల్ ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు. తిరుమల నగర్ గ్రామపంచాయతీ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక భక్తి సిద్ధి ఆంజనేయస్వామి ఆలయం వద్ద టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

శ్రీకాళహస్తిలో...ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి

అర్పించారు. చెడుపై మంచి అంతిమంగా విజయం సాధిస్తుందన్నారు. చంద్రునికి గ్రహణం వదిలి బయటకువ చ్చారన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కసితో పనిచేయాలని కోరారు. బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు, బొజ్జల బందమ్మ, ఎస్సీవీ దిలీప్, గుమ్మడిపూడి దశరథాచారి, గోగినేని భాస్కరనాయుడు పాల్గొన్నారు.బాలాయపల్లిలో టిడిపి మండల కన్వీనర్ రాయి మస్తాన్ నాయుడు ఆధ్వర్యంలో హనుమాన్ విగ్రహం వద్ద 101 టెంకాయలు కొట్టి, బాణసంచా పేల్చారు. **తొట్టంబేడులో** టిడిపి మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. శింగమాలలో వీరభద్రస్వామి ఆలయంలో 108 టెంకాయలు కొట్టి స్వీట్లు పంచిపెట్టారు.

పుత్తూరులో... అంబేద్కర్ కూడలినందు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి గాలి భానుప్రకాష్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచిపెట్టారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గంజి మాధవయ్య, గాలి జీవరత్నం నాయుడు పాల్గొన్నారు. **గూడూరులో..** టిడిపి అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద మిఠాయిలు పంచిపెట్టారు. **రామచంద్రాపురంలో..** ప్రధాన కూడలి వద్ద అధ్యక్షులు ఎం.తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో స్వీట్లు పంచిపెట్టారు. చేకూరి జనార్ధనచౌదరి, కె.నరసింహారెడ్డి, ఈ.ఉమాపతినాయుడు పాల్గొన్నారు. అనుపల్లిలో మాజీ ఎంపిపి డి.బిందుమాధవి, మండల బీసీ సెల అధ్యక్షులు జవ్వాది ప్రకాష్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచిపెట్టారు. **యర్రావారిపాలెంలో..**టిడిపి జనసేన ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. **బిఎన్ కండ్రిగలో..** వినాయకుని గుడి వద్ద కొబ్బరికాయలు కొట్టారు. మండల అధ్యక్షులు ఎం.సుధాకర్‌నాయుడు, కన్నయ్యనాయుడు, ఉషారాణి పాల్గొన్నారు.

రేపు శెట్టిపల్లె భూములకు ప్రొసీడింగ్ ఆర్డర్స్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఎన్నో దశాబ్దాలుగా తమ భూములకు హక్కు పై పోరాడుతున్న నేపథ్యంలో నవంబర్ 2న ప్రభుత్వం అధికార యంత్రాంగం రైతులకు, ప్లాట్ల కొనుగోలుదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని శెట్టిపల్లి గ్రామస్తులు బత్తెన బాబు, బాల మురళీకష్ణ సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం ఈ విషయమై స్థానికంగా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా అనుభవంలో ఉన్న భూమికి హక్కు కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నామని, ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ సమస్య పరిష్కారం కాలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో భూములను ల్యాండ్ పూలింగ్ కింద సమస్యను పరిష్కరిస్తామని చెప్పి జీ.వో ను సైతం విడుదల చేశారన్నారు. కానీ భుసమస్యను పరిస్కరించలేక పోయారు. అయితే 2019 వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేసే విధంగా కషి చేసారని అందుకు ఎమ్మెల్యేకి రైతులు, కొనుగోలు దారులు ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గ్రామం కార్పొరేషన్‌లో విలీనం అయితే భూ సమస్య పరిష్కారం

దశాబ్దాల కల నెరవేరింది: గ్రామస్తులు

సులువుగా ఉంటుందని, గ్రామస్తులు దశాబ్దాలుగా రైతుల భూముల హక్కుల కోసం ఎదురుచూస్తున్నారని తెలుసుకొని సమస్య పరిష్కరించిన తర్వాత ఎన్నికలకు ఓట్ల కోసం గ్రామానికి వస్తానని భూమన అభినయ్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అప్పటి నుంచి భూమన అభినయ్ రెడ్డి శెట్టిపల్లి భూముల సమస్య పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్, ఆర్డిఓల దష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కార్యచరణ చేశారన్నారు. భూమన అభినయ్ రెడ్డి చెప్పినట్టే భూ సమస్యకు పరిష్కారం చూపుతున్నందుకు గ్రామస్తులు, ప్లాట్ల కొనుగోలుదారులు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి, కుమారుడు భూమన అభినయ్ రెడ్డి లకు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. వైసిపి పంచాయతీ ఉపసర్పంచ్ రామకష్ణ, గ్రామస్తులు కొనుగోలుదారులు పాల్గొన్నారు.

'సింగిల్ డెస్క్'లో 408 యూనిట్లకు అనుమతి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

పి.ఎం.ఈ.జి.పి రుణాలను, ఉద్యమ్ 2023-24 లక్ష్యాల మేరకు సకాలంలో రుణాల మంజూరు, గ్రౌన్డింగ్ చేయాలని, పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు నిబంధనల మేరకు అమలు చేయాలని, తదనుగుణంగా సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి). సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమం (పి.ఎం.ఈ.జి.పి.) సమీక్షిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను లబ్దిదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలిస్తే 268 యూనిట్ల లక్ష్యానికి గాను 408 యూనిట్లు మంజూరు చేయగా 221 గ్రౌండింగ్ అయ్యాయని మిగిలిన వాటి గ్రౌండిన్గ్ కొరకు త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత మేరకు సత్వరమే యూనిట్లు మంజూరు, పెండింగ్ దరఖాస్తుల గ్రౌన్డింగ్ చేయాలని, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించబడిన లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2023 నుండి ఈ నెల 29 నాటికి 457 పరిశ్రమలకు గాను 409 అనుమతులు ఇచ్చామని, మరో 36 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. క్లస్టర్ అభివద్ధి కార్యక్రమం ఏర్పేడు మండలం మధవమాల కింద వుడ్ కార్వింగ్ క్లస్టర్, కాపర్ వేజెల్స్ క్లస్టర్ ఎర్రమరెడ్డి పాలెం, రేణిగుంట మండలం, వెంకటగిరి శారీ ప్రింటింగ్, డైయింగ్ క్లస్టర్, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. తిరుపతి జిల్లా నుండి పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతులు 2023-24 సంవత్సరంలో ఆగస్ట్'23 నాటికి 4947.09 కోట్లుగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి చంద్రశేఖర్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకష్ణ రెడ్డి పాల్గొన్నారు.

బర్డ్ ట్రస్టుకు రూ.70 లక్షలు విరాళం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కర్ణాటక రాష్ట్రం హారోహల్లికి చెందిన ఆర్కిడ్ లామినేట్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి టి.బాలసుదర్శన్‌రెడ్డి బర్డ్ ట్రస్టుకు 70 లక్షలా ఏడు వేలా 700 రూపాయలు విరాళంగా అందించారు.ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో ఈవో ఎవి.ధర్మారెడ్డికి దాత అందజేశారు. ఏడు కొండలకు సూచికగా ఈ విరాళాన్ని అందించినట్టు దాత తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్పరెడ్డి పాల్గొన్నారు.

ఎస్వీసీఈలో ఘనంగా ఐక్యత దినోత్సవం

తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర పై విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశం విచ్ఛిన్నమైన పరిస్థితుల్లో అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి నడిపించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకొని దేశ అభివద్ధికి ఏకతాటిపైకి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులచే ఐక్యత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు చంద్రయ్య, సుజన్ కుమార్ పాల్గొన్నారు.

లక్ష్మీపురం సర్కిల్ డ్రైనేజీ పనులు పరిశీలన

తిరుపతి టౌన్ : లక్ష్మీపురం 13వ డివిజన్ ప్రాంతంలో జరుగుతున్న డ్రైనేజి నిర్మాణ పనులను కార్పొరేటర్ ఆంజినేయులుతో కలిసి డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మంగళవారం పరిశీలించారు. కౌన్సిల్ ఆమోదంతో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించడం జరుగుతుందన్నారు. డిఇ సంజయ్‌కుమార్, కాంట్రాక్టర్ వేణుకు సూచనలు జారీ చేశారు.

ఇందిరాగాంధీకి నివాళి

తిరుపతి టౌన్ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో సంజయ్‌గాంధీ కాలనీ పార్టీ కార్యాలయం వద్ద నివాళి అర్పించారు. ఇందిరాగాంధీ దేశంలోని బ్యాంకులను జాతీయం చేశారని, ఘరీబీ హఠావో పేరుతో రోటీ, కపడా, మకాన్ నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారన్నారు. సీలింగ్ భూములను ఎస్సీ, ఎస్టీలకు పంచిపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జావిద్, రావనన్, సుప్రజ, రవి, వెంకటేష్ గౌడ్, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

జ్యుడీషియల్ అకాడమీకి స్థల పరిశీలన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

జ్యుడీషియల్ అకాడమీ ఏర్పాటు కోసం తిరుపతి ఆర్డిఓ నిశాంత్ రెడ్డి మంగళవారం మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ సర్వే నెంబర్ 1లో స్థల పరిశీలన చేశారు. జ్యుడిషల్ అకాడమీ ఏర్పాటుకు దాదాపు నాలుగున్నర ఎకరాల స్థలం కావలసి ఉంది. తిరుపతి అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ, ఆర్ఐ జానీ భాష, సర్వేయర్ వెంకటరమణ, వీఆర్వో భూపతి ఆర్డీవో వెంట ఉండి స్థల వివరాలను తెలిపారు.

8న విద్యాసంస్థల బంద్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేసే ఆలోచనను మోడీ విరమించుకోవాలని, విభజన హామీల్లో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ 8న విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని నేతలు డిమాండ్ చేశారు. తిరుపతి యశోదానగర్‌లోని ఎంబి భవన్‌లో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.జయచంద్ర, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శివారెడ్డి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.మాధవ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, పి డి ఎస్ ఓ జిల్లా కార్యదర్శి ఆర్.ఆశ, పిడిఎస్ యూ నాయకులు మహేష్ మాట్లాడుతూ లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించి అదానీకి అప్పగించే కుట్ర జరుగుతోందన్నారు. కార్మిక ప్రజాసంఘాలు చేస్తున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చినట్లు చెప్పారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తే రాయలసీమ జిల్లాల్లోని నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. నాయకులు ఎం.నరేంద్ర, కె.సుమన్, రవి, తేజ, శివ, బండి చలపతి, నవీన్, సుందర్; రామక్రిష్ణ, సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా వాకర్స్ డే

తిరుపతి టౌన్ : వాకర్స్ దేను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం 5 నుండి 9 వరకు వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ అర్కాట్ కష్ణప్రసాద్ ఆధ్వర్యంలో తిరుపతి లోని వివిధ పార్క్ లలో వాకర్స్ డే ఘనంగా నిర్వహించారు. అర్కాట్ కష్ణప్రసాద్ మాట్లాడుతు వాకర్స్ ఇంటర్నేషనల్ ఏర్పాటుకు కషి చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఆళ్వార్ దాస్ పుట్టినరోజు సందర్భంగా ఇదే రోజును వాకర్స్ డే గా ప్రకటించారని, తిరుపతి మంగళం రోడ్డు లో పేదవిద్యార్థుల శిక్షణా కేంద్రంలో వాకర్స్ డే ను నిర్వహించారని, తరువాత తిరుమల బైపాస్ రోడ్డులో గల ప్రకాశం మునిసిపల్ పార్క్ నందు, కేశవాయనగుంట దగ్గర జగ్గజీవన్ జీవనరామ్ మునిసిపల్ పార్క్ నందు గల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ డే ను ఘనంగా నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షణా కేంద్ర నిర్వాహకులు వెంకటేశ్వర్లు, ప్రకాశం మునిసిపల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి గోపి నాయుడు, కోశాధికారి జగన్నాథం జగజీవన్ రామ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఉదయగిరి రఘు, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

రూ.25 లక్షల పక్కా బిల్డింగ్ హాం'ఫట్'

అధికారులుతో అక్రమార్కుల కుమ్మక్కు

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు

రాజకీయ నాయకుల అండదండలు, అవినీతి అధికారుల ఆశీస్సులు అక్రమార్కులకు వరంగా మారింది. ప్రభుత్వ ఆస్తుల వివరాలు అక్రమార్కులిచ్చే కాసులకు కక్కుర్తి పడి కొంతమంది అధికారులు ఉప్పందిస్తున్నారు. అదును చూసుకొని ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా మింగేస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో పేదలు గుడిసెలు వేస్తే సవాలక్ష చట్టాలు, సెక్షన్ లతో సహా వల్లించి గుడిసెలు పీకేసే అధికారులు పెత్తందార్ల జోలికి మాత్రం వెళ్ళడం లేదు. తమ రాజకీయ పలుకుబడి, బలగాన్ని వినియోగించి ప్రైవేటు ఆస్తులను కూడా కంచెలేసి చంపేస్తామని బెదిరించి నీ చేతనైంది. చేసుకో అని సవాలిసురుతున్న సంఘటనలు మండలంలో కోకొల్లలు. ఫిర్యాదు చేసినా తమకేమి తెలియదన్న చందంగా వ్యవహరిస్తున్న సంఘటనలతో పలు విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వం పై ప్రజల్లో నమ్మకం నానాటికి సన్నగిల్లుతోంది. బెదిరింపులు దౌర్జన్యం, అంగ బలం ,అర్ధ బలం, పలుకుబడే పెట్టుబడిగా గ్రామ స్థాయి చోటామోటా నాయకులు సైతం పల్లెల్లో దొరికిన కాడికి దోచేస్తున్నారు. సామాన్యులు వీరు చేస్తున్న ఆగడాలను చోద్యం చూడడం తప్ప ఎదిరించే ధైర్యం సాహసం చేయలేక నిట్టూర్పు విడుస్తున్నారు. కరెక్టుగా ఇటీవల స్థానిక దీదాంర్లపల్లి పంచాయితీ గోటూరువాండ్లపల్లిలో జరిగిన పక్కా బిల్డింగ్ మాయం ఇందుకు అద్దం పడుతోంది.

గోటూరువాండ్లపల్లిలో వున్న రూ.25లక్షల విలువచేసే పక్కా బిల్డింగ్‌పై స్థానిక నాయకుడి కన్ను పడింది. అనుకొన్నదే తడవుగా కొంత మంది అధికారులతో విచారించి వివరాలు సేకరించినట్టు సమాచారం. ఎలాగైనా కాజేసి సొమ్ము చేసుకోవాలని కొంతమంది అధికారులతో కలిసి స్కెచ్ కి రూపకల్పన చేసుకొన్నాడు. ఓ శుభముహూర్తాన అమలుకు రంగం సిద్దం చేసుకొన్నాడు. అదును చూసుకుని విలువైన ఆ పక్కా బిల్డింగ్‌ను రాత్రికి రాత్రి ధ్వంసం చేసి అందుకు వినియోగించిన కట్రాయి, టేకు కిటికీలు, ద్వారబంధనాలు, అందులో వున్న విలువైన వస్తువులు మాయం

చేసిన సంఘటన మండలంలో సంచలనంగా మారింది. ఇది తెలుసుకొన్న గోటూరువాండ్లపల్లి నివాసి ఎంపిడిఓకు ఆ పక్కా బిల్డింగ్ ప్రభుత్వానిదా?ప్రైవేటుదా?తేల్చండని ఫిర్యాదు చేయడంతో గుట్టురట్టయింది. రోజులు గడిచిపోతున్నా ఎంపిడిఓలో స్పందన కరువయ్యింది. కాలయాపన చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈవిషయమై ఎంపీడీవో ను వివరణ కోరగా ఎంఈఓను అడగాలని ఆయన శాఖకూ సంబంధం వుందని, అవసరమైతే గోటూరువాండ్లపల్లికి వెళ్ళి పరిశీలించి విచారిస్తామని, సంబంధిత అక్రమార్కునికి వార్నింగ్ కూడా ఇచ్చానని తెలపడడంతో వార్నింగ్ అంటే వదిలేస్తున్నారా అని 'ప్రజాశక్తి' అడిగిన ప్రశ్నకు సమాధానం దాటవేశారు. ఈవిషయం ఎంఈఓకు ఏమి సంబంధమో అధికారులకే ఎరుక. తిరుపతి జిల్లా కలెక్టర్ స్పందించి, ప్రభుత్వం పై ప్రజల్లో నెలకొన్న అభద్రతా భావాన్ని తొలగించి భరోసా కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

ఓటరు పెండింగ్ దరఖాస్తులు త్వరగా ఆన్ లైన్ చేయాలి : జెసి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఎన్నికల కమిషన్ ఇఆర్ఓ నెట్ అందుబాటులోకి వచ్చిందని వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తియిన దరఖాస్తులు వెంటనే అప్ లోడ్ చేయాలని జాయింట్ కలెక్టర్ డి కె బాలాజీ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం అమరావతి నుండి ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ -2024 పై ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జెసి, డిఆర్ఓ , ఇఆర్ఓ లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించామని , పెండింగ్ దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇ ఆర్ ఓ నెట్‌లో అప్ లోడ్ చేయాలని , తిరుపతి జిల్లా కు సంబంధించి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన బాగుందని నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జాయింట్ కలెక్టర్ ఇ ఆర్ ఓ లకు సూచనలిస్తూ ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ -2024 సంబంధించి ఈ నెల 24 న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామని, ఎన్నికల కమిషన్ ఇ ఆర్ ఓ నెట్ క్లోజ్ అయ్యేనాటికి పెండింగ్ దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి అయినవి త్వరగా అప్ లోడ్ చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ విధుల్లో అలసత్వం లేకుండా చూడాలన్నారు. తొలగింపులకు సంబంధించి తప్పనిసరి రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీస్ ఇవ్వాలని , తిరిగి వచ్చిన వాటిని 15 రోజుల తరువాత బి ఎల్ ఓ లు సంబంధిత అడ్రస్ కు వెళ్లి పూరి వివరాలతో ఫైలు రూపొందించాలని సూచించారు. ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలు దృష్టి పెట్టి పక్కగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని , బి ఎల్ ఓ లతో సమావేశాలు ఏర్పాటు చేసి సూచనలివ్వాలని సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ పెంచల కిషోర్ , ఆర్డిఓ లు తిరుపతి నిశాంత్ రెడ్డి , శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి, గూడూరు కిరణ్ కుమార్ ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు , కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంటు చంద్రశేఖర్, ఎఇఆర్ఓ లు పాల్గొన్నారు

పేదరిక నిర్మూలనే జగనన్న ప్రభుత్వ ధ్యేయం: మంత్రి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పేదరిక నిర్మూలనే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి ఆర్కే రోజా పేర్కొన్నారు.మంగళవారం పుత్తూరు మున్సిపాలిటీ లోని 1వ వార్డు పల్లురు సచివాలయ పరిధిలో ఉన్న మిట్ట పల్లురు, కట్ట కింద రామకృష్ణాపురం వీధిలో గడప పడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అంది స్తున్న సం క్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి పనులు వివరించారు. ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలోని హామీలను 99 శాతం నెరవేర్చామని, అవినీతికి తావులేకుండా వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు ఇంటి గుమ్మం వద్దకే వస్తున్నా య న్నారు. అవ్వాతాతల పెన్షన్ అందిందా ? చేయూత అందిందా ? అమ్మఒడి అందుతోందా?' అంటూ ఆరా తీశారు. అందరూ అన్నీ అందు తున్నాయని సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా

మంత్రి రోజా మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సం క్షేమ పథకాల ద్వారా లక్షల్లో లబ్ధి చేకూరుతోందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి సచివా లయానికి రూ.20 లక్షల ప్రత్యేక నిధులు అందుతున్నాయ్ణని అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల సమయంలో పలు హామీలు గుప్పించే చంద్రబాబునాయుడు, తర్వాత ప్రజల ను మోసం చేయడమే ఆయన నైజమన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికా భివృద్ధి సాధించాలంటే రాష్ట్రానికి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావా లన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, కౌన్సిలర్లు ఏకాంబరం, గుణ, మోహన్ రెడ్డి, దిలీప్ నాయకులు జయచంద్ర, తిరునావక్కరుసు, ప్రసాద్, గోపి, చక్రి పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని సమగ్ర దేశాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో మంగళవారం ప్రజారక్షణ భేరి కరపత్రాలను, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టిన ఈ పదేళ్ల కాలంలో బుల్ డోజర్ రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను నడిరోడ్డు మీద నగ్నంగా ఊరేగించిన గొప్ప ఘనతగా చెప్పుకుంటున్న కీచకుల మధ్యే పాలన మోడీ నిరంకుశ పాలనకు, ధ్వంద నీతికి నిదర్శనమన్నారు. మోడీ పాలనలో నిరుద్యోగం, దళిత, మహిళలపై దాడులు, మత విద్వేషాల అధికమైపోయా యన్నారు. పెద్దల సభలో నల్ల చట్టాలను ఆమోదిస్తూ, కార్పొరేట్లకు కొమ్ము కాస్తోందంటూ మండి పడ్డారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన మతోన్మాద బిజెపికి జగన్ ప్రభుత్వం మద్దతు పలకడం శోచనీయ మన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, రాష్ట్రాన్ని పూర్తిగా గాలికొదిలేశా యనీ, ప్రధాన రాజకీయ పార్టీలు అధికారం కోసం కుస్తీలు పడుతున్నాయే తప్ప, ప్రమాదంలో పడ్డ రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకునేందుకు ముందడుగు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్న బిజెపి విష కౌగిలి నుంచి వైసిపి, టిడిపి, జనసేన బయటకు రావాలని సూచించారు. లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని సమగ్ర దేశాభివృద్ధి కోసం మహోద్యమం చేస్తున్న సిపిఎం ప్రజారక్షణ భేరి బహిరంగ సభ నవంబర్ 15న విజయవాడ వేదికగా జరుగుతుందన్నారు. దీనికి సంఘీ భావంగా నవంబర్ 5న ప్రజారక్షణ భేరి బస్సుయాత్ర శ్రీకాళహస్తికి చేరుకుంటుందన్నారు. శ్రీకాళహస్తి ప్రజలు పార్టీలకు అతీతంగా బస్సు యాత్రకు సంఘీభావం తెలిపి, బహిరంగ సభలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, గెడి వేణు, సంక్రాంతి వెంకటయ్య, కుమార్ పాల్గొన్నారు.

నాయుడుపేట : ఈ నెల 15న విజయవాడలో నిర్వహించే ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు స్థానిక సుందర రామిరెడ్డి భవన్‌లో కరపత్రాలు విడుదల చేశారు.

సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ

కరపత్రాలు, స్టిక్కర్లు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

నవంబర్ 5న బస్సు యాత్ర నాయుడుపేట చేరుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు శివ కవి ముకుందా, చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నిర్బంధాలు ముందస్తు అరెస్టులు బైండోవర్ కేసులు అక్రమమని తెలిపారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి కోసం నవంబర్ 15 జరిగే ప్రజా రక్షణ భేరి సభను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు చంద్రకళ, రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు పుట్టయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్న దాత

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని పలువురు దాతల దాతృత్వంతో పాట మండలంలోని శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు, వికలాంగులకు, వృద్ధులకు అనేక రకాలుగా పలు ఆర్థిక సహాయ, సహకారాలు అందిస్తున్నామని శ్రీ షిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం రమణయ్య అన్నారు. కొండూరుకు చెందిన యుగంధర్ రెడ్డి కుమార్తె విద్యార్థిని దువ్వూరు సాయి ప్రణవికి 10 వేల రూపాయలు, మరొక విద్యార్థి సూళ్లూరు పేట మండలం ఎన్ఎమ్‌కండ్రిగకు చెందిన బి టెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్న వేనాటి మేఘనాథ్‌రెడ్డికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్లూరు కోటేశ్వర్ రెడ్డి, పన్నగ సాయి, ఆవుల సుబ్బయ్య పాల్గొన్నారు.

మేరిగను కలిసిన తాళమ్మ దేవస్థాన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు గ్రామదేవత తాళమ్మ దేవస్థాన కమిటీ సభ్యులు శాసనమండలి విప్ మేరిగ మురళీధర్ ను గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో ఆయన నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సత్కరించారు. తాళమ్మ దర్శనార్థం ఆలయానికి రావాలని మురళీధర్ ను ఆహ్వానించారు. అమ్మవారికి జరుగుతున్న పూజా కార్యక్రమాలు, గ్రామ ఉత్సవం గురించి చర్చించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా మురళీధర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చెంచయ్య గౌడ్, చంద్రయ్య గౌడ్, చిన్న గౌడ్, పెంచలయ్య గౌడ్, శ్యాంప్రసాద్ గౌడ్, సూర్యగౌడ్ పాల్గొన్నారు.

శాసనమండలి విప్ మేరిగ మురళీధర్‌ను సన్మానిస్తున్న తాళమ్మ ఆలయ కమిటీ సభ్యులు

ఎంపిపి యుగంధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ఎంపిపి బాలం యుగంధర్ రెడ్డి జన్మదిన వేడుకలు తన కార్యాలయంలో అధికారులు నాయకులు అభిమానులు మధ్య ఘనంగా జరుపు కొన్నారు. ఎంపీడీఓ దేవేందర్ బాబు ఎంపిపి యుగంధర్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కొండారెడ్డి, పాళెం నరసింహా రెడ్డి, దేవీ ప్రసాద్, మునిరామ్, సర్పంచ్ మనోహర్, ఈఓపిఆర్డి సోమశేఖర్ రెడ్డి, సెక్రెటరీలు మదన్మోహన్ రాజు,మోహన్ రెడ్డి, విఆర్వోలు మల్లికార్జున రెడ్డి, సిబ్బంది కల్పన, బిందు, యుగేష్, శ్రీరాములు, ఇమ్రాన్, శైలజ శుభాకాంక్షలు తెలిపారు.

దొరస్వామినాయుడుకి నివాళి

ప్రజాశక్తి -రామచంద్రపురం: రామచంద్రాపురం మండలం మాజీ ఎంపిపి తానికొండ కేశవులు నాయుడు తండ్రి, దొర ప్లాస్టిక్స్ సంస్థ అధినేత తానికొండ దొరస్వామి నాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం దొరస్వామి నాయుడు భౌతికాయానికి చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పూలమాలవేసి నివాళులర్పించారు. కేశవుల నాయుడుని పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలరెడ్డి, జయ చంద్ర నాయుడు, మురళీమోహన్, రెడ్డప్ప, ఉమాపతి నాయుడు, జనార్ధన్ చౌదరి పాల్గొన్నారు.

పొదుపుతోనే జీవితాల్లో సంతోషం

ప్రజాశక్తి.- బుచ్చినాయుడు కండ్రిగ: బిఎన్‌కండ్రిగ వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమావేశ మందిరంలో ప్రపంచ పొదుపు దినోత్సవం చెంచులక్ష్మి యానాది మహిళా సంక్షేమ పరస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా చెంచులక్ష్మి మ్యాక్స్ అధ్యక్షురాలు అనిత లక్ష్మి మాట్లాడుతూ మహిళలు పొదుపుతోనే మన జీవితాల్లో ఆర్థిక సాధికారిక త సాధిస్తున్నారని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి తమ సంస్థ ద్వారా మహిళలకు స్వయం ఉపాధి, వ్యవసాయం, పాడి పశు పోషణ, చీరల వ్యాపారం, కూరగాయల వ్యాపారం , కిరాణా కొట్టు, గొర్రెల పెంపకం, పిల్లల విద్య కోసం అత్యవసర సమయాల్లో వైద్యం కోసం ఆర్థిక సహకారం అందిస్తున్నామని 18 నుండి 55 సంవత్సరాల లోపు మహిళలను పొదుపు సంఘాలుగా ఏర్పరిచి వారికి గ్రూపు హామీతో 30 వేల నుండి సుమారు లక్ష వరకు ఎలాంటి వ్యక్తిగత హామీ లేకుండా రుణాలకు ఇస్తున్నామని ఇప్పటివరకు తిరుపతి ఏర్పేడు, శ్రీకాళహస్తి, బి ఎన్ కండ్రిగ కేబీపి పురం మండలాల్లో మహిళలకు సుమారు రెండు కోట్ల పైగా రుణాల అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమేక్స్ ప్రసిడెంట్ దశరధ రెడ్డి, స్వమాక్స్ అధ్యక్షులు విశ్వనాథ్, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు రాజారెడ్డి మ్యాక్స్ ఈవో శ్రీనివాసులు చెంచులక్ష్మి మ్యాచ్ డైరెక్టర్లు సుభాషిని కుమారి సుస్మిత ఇందిరా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు సుధీర్ ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్లు సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, వేణుగోపాల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సంధ్యా గుర్నాథం, బిఎన్ కండ్రిగ సర్పంచి వెంకటమ్మ,వెస్ట్రవరత్తూర్ సర్పంచ్ దయాకర్ పాల్గొన్నారు.

చంద్రబాబుకు సంపూర్ణ ఆరోగ్యం కలగాలి: జనసేన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్టు ద్వారా మధ్యంతర బెయిల్ లభించడం సంతోషకరమని జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ మంగళవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో, ఇనుమడించిన ఉత్సాహంతో ప్రజా సేవకు పునరంకితం కావాలని ఆకాంక్షించారు. ఆయన అనుభవం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమని చంద్రబాబు కోసం కోట్లాది మంది ఎదురు చూస్తున్నారని తెలిపారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ జల్ ఉత్సవ్

ప్రజాశక్తి- ఏర్పేడు : మండలంలోని పాపానాయుడుపేట గ్రామంలో సర్పంచ్ మేకళత్తూరు లలిత కరుణాకర్ అధ్యక్షతన హర్ ఘర్ జల్ ఉత్సవ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యం.హరికృష్ణ, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

ప్రజాశక్తి -కోట : కోట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసు అమర వీరుల సంస్మరణ వేడుకల సందర్భంగా కోట, వాకాడు, చిట్టమూరు పోలీస్ స్టేషన్ల సబ్ ఇన్‌స్పెక్టర్లు నేతృత్వంలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి వాకాడు సీఐ హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాకాడు సీఐ హరికృష్ణ మాట్లాడుతూ కోట లో రక్తదాన శిబిరం ఏర్పాటు గర్వంగా ఉందని, ఈ శిబిరంలో భారీ సంఖ్యలో రక్తదానం చేయడం సంతోషం ఉందన్నారు. ఈ శిబిరంలో వాకాడు సర్కిల్ పరిధిలోనీ మండలాల పోలీసులతో పాటు అనేక మంది యువకులు రక్తదానం చేశారు వారికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ రక్తదానంలో పాల్గొన్న ప్రజలందరికీ, ఉద్యోగులు, యువకులు, స్వచ్ఛంద సంస్థలు, ఆటో యూనియన్ కార్మికులు, అన్నీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పోలీసులకు సీఐ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని కోట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సీఐ ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లా డుతూ శాంతి భద్రతల సంరక్షణలో పోలీసులు కీలకమన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మంగళవారం ఎంతోమంది రక్తదానం చేశారు. జిల్లా ఎస్పీ, గూడూరు డీఎస్పీ, వాకాడు సీఐ ఆదేశాల మేరకు మూడు మండలాల పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలకు ఎస్ఐ పుల్లారావు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట ఎస్ఐ పుల్లా రావు, వాకాడు ఎస్ఐ రఘునాథ్, చిట్టమూరు ఎస్సై గోపి, కోట ప్రభుత్వ వైద్యశాల ఇన్‌చార్జ్ డాక్టర్ రూప, డాక్టర్ డోమ్ ప్రియ రావు, గూడూరు రక్తనిధి కేంద్రం అధికారులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి, వల్ల భాయ్ పటేల్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గూడూరు పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పంటా శ్రీనివాసులురెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఆయన మాట్లాడుతూ ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులా చంద్ర శేఖర్, భాస్కర్ రెడ్డి , నేహమ్య, వేమయ్య, శ్రీహరి, నాగరాజు, తాజుద్దీన్, మూర్తి , ఉదయ్, ప్రకాష్ పాల్గొన్నారు.

తొట్టంబేడులో

తొట్టంబేడు: మండలంలో దిగువ సాంబయ్య పాళెం ప్రాథమిక పాఠశాలలో సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రహ్మణ్యం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

కోట : స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి మొట్టమొదటి హోంమంత్రిగా సేవలందించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కోట ఎంపిడిఓ భవాని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డీ షేక్ నయిమ్, పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాసులు, కిరణ్ కుమార్, రాఘవయ్య, శ్రీలక్ష్మి, సుమలత, అల్లాభక్షు, తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బియన్‌కండ్రిగ: మంగళవారం సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా మండలం లోని కలివెట్టు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తాదివస్)' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రార్థనా సమావేశంలో ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు నాదెండ్ల మురళి విద్యార్థులచే జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞను చేయించి భారత దేశ సమగ్రత, ఐక్యత గురించి గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, వేణుగోపాల్, దాసు, మాధవీలత పాల్గొన్నారు.

బియన్‌కండ్రిగలో

పుత్తూరు టౌన్ : అసాధారణమైన ధైర్యసాహసాలతో పటేల్ ఉక్కుమనిషిగా ప్రసిద్ధి చెందారని డాక్టరు జి.శ్రీనివాసులు రెడ్డి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగాప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు "ఐక్యతా ప్రతిజ్ఞ' చేశారు. సభలో ఇతర వక్తలు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను కొనియాడారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సభలలో ఎన్ఎస్ఎస్ అధికార్లు డాక్టరు కె. శ్రీనివాసులు, డాక్టరు టి రఘురామన్, అధ్యాపకులు పి హరిబాబు, వి వీరయ్య, డాక్టరు సుజన, సూరిబాబు, మన్యం నరసింహులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాకాల: దేశ సమైక్యతలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ది కీలకపాత్ర అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మోహిదీన్ బాష అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాసిలామని, అధ్యాపకులు రమేష్ కుమార్, ఈశ్వర బాబు, చిట్టి కళావతి, రమణమ్మ, వినోద్, లక్ష్మి, ప్రసన్న విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు రూరల్ : గూడూరు మండల పరిధిలోని విందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు, వాలంటీర్లు ఉపాధ్యాయులు, జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ఐక్యతా పరుగు నిర్వహించారు. అనంతరం పౌర శాస్త్ర అధ్యాపకులు ప్రవీణ్ గురు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

క్యాంపస్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో

ఎమ్ విద్యావతి మాట్లాడుతూ పటేల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రామ్ అధికారులు ఆచార్య కిషోరి, డాక్టరు పద్మావతి, డా. మాధవి, డా.యువశ్రీ, డా. సుజాత, డా. మల్లేశ్వరమ్మ, వజీహ భాను, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్వీయూ సెనేట్ హాల్లో సమావేశం జరిగింది. విసి రాజారెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవాన్ని ఏక్తాదివస్ గా జరుపు కుంటున్నామని, స్వాతంత్ర్యనంతరం ఐదు వందలపైగా సంస్థానాలను భారతదేశంలో కలిపిన ఘనత పటేల్ గారిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభం, డీన్ కిశోర్ , ఇంచార్జ్ రిజిస్ట్రార్ చంద్రయ్య, మీడియా కో ఆర్డినేటర్ డా. పిసి. వెంకటేశ్వర్లు , అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి: సిపిఎం

ప్రజాశక్తి- రేణిగుంట: రేణిగుంట గ్రామపంచాయతీ లో చెత్త సేకరణ ఉచితంగా చేయాలని, డ్రైనేజ్ కాలువలు పూడిక, పారిశుద్ధ్యం పనులు, దోమలు నివారణ, తాగునీటి సమస్య, ప్రజల సౌకర్యార్థం 24 గంటలు తాగునీటి కుళాయిలు, వీధిలైట్లు, పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేసి స్థానిక ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని రేణిగుంట సిపిఎం నాయకులు మండల ఈవోపిఆర్డి అధికారి ఎం వెంకటరత్నమ్మను, రేణిగుంట గ్రామ పంచాయతీ ఈవో రవిశంకర్ రెడ్డి లను మంగళవారం కలిసి స్థానిక సమస్యలపై 'వినతి పత్రం' అందించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కె. హరినాథ్ మాట్లాడుతూ వినాయకనగర్ లో 'చెత్త సేకరణ ఆటో బండి' పూర్తిగా రావడం లేదు.ఉచితంగా చెత్త సేకరించాలని కోరారు. పాంచాలినగర్, వినాయకనగర్, బుగ్గ వీధిలో 'డ్రైనేజ్‌ల పూడిక వెంటనే తీయించి నీళ్ల నిలవకుండా చేయాలని కోరారు. రేణిగుంట పంచాయతీ మొత్తం రోగాలకు నిలయంగా ఉన్న డ్రైనేజ్‌లు, మురికి గుంతలలో దోమల నివారణ మందు పిచికారి అన్ని వార్డుల్లో వారానికి ఒకసారి చేయాలన్నారు. పాంచాలినగర్‌లో 10 రోజులకోసారి తాగునీరు వదులుతున్నారని 2 రోజులకు ఒకసారి నీళ్లు వదిలేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 24 గంటలు తాగునీరు కుళాయిలు ఏర్పాటు చేయాలని, వినాయకనగర్ లో తురాబ్ లైన్ మెట్ట (సిఆర్ఎస్ రిటైర్ రాజేంద్ర) ఇంటి వద్ద, , మెట్ట- డౌన్ 5వ వీది(మర్రిగుంట మునెమ్మ) ఇంటి వద్ద, 6వ వీధి (కరెంటు లైన్ ఇన్‌స్పెక్టర్ గోపి) ఇంటి సర్కిల్ లో ప్రజల సౌకర్యార్థం కుళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. బిస్మిల్లా నగర్ పార్క్ వీధి (విఆర్‌వో భాస్కర్) ఇంటి సర్కిల్ వద్ద, అభయ క్షేత్రం ఆఫీస్ (5వ వీధి)లో '24 గంటల తాగునీరు కుళాయి కనెక్షన్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. వివేకానంద కాలలో గంగమ్మ గుడి వద్ద 'తాగునీరు బోరు పంపు మరమ్మతు చేయాలని, అదే చోట కరెంట్ పోల్స్-2 వేశారు వాటికి 'కరెంట్ వైర్లు , లైట్లు ఏర్పాటు చేయాలన్నారు.టిఫిన్ అంగడి (రషీద్ - సేట్) ఇంటి వద్ద పంచాయతీ వాటర్ పైప్ లైన్ ద్వారా చివరి వరకు నీళ్ల రాక ఇబ్బంది పడుతున్నారని, 'ఎయిర్ పైప్' ఏర్పాటు చేయాలన్నారు. వివేకానంద కాలనీ రెండు వీధులకు తాగునీరు పట్టుకోవడానికి 'పబ్లిక్ కుళాయిలు -5 చోట్ల' ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయాలన్నారు. రేణిగుంట పంచాయతీ పరిధిలో చిన్న పిల్లలను, స్కూల్ కు వెళ్లే విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్న కుక్కలను 'అనిమల్ కేర్' సిబ్బందికి అప్ప చెప్పాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటరమణ, సెల్వరాజ్, కుప్పస్వామి, మాజీ వార్డు సభ్యురాలు కె. ఈశ్వరమ్మ, శివానందం, సిఐటియు అధ్యక్షుడు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

'మేరా మట్టి మేరా దేశ్‌క'లో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్

ఆజాధిక అమృత మహోత్సవలో పాల్గొన్న ఫీల్డు అసిస్టెంటు జి రమేష్

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న మేరా మట్టి మేర దేశక ఆజాధిక అమృత మహోత్సవ కార్యక్రమానికి ఎర్రవారిపాలెం మండలం చింతగుంట పంచాయతీకి చెందిన ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ జి రమేష్ మండలం ఉపాధి హామీ ఆఫీస్ తరపున పాల్గొన్నారని మీడియాకు మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. మండలం నుంచి ఢిల్లీకి మట్టి తీసుకువెళ్లి అక్కడ కార్యక్రమంలో పాల్గొని మండల విశిష్టత, అభివృద్ధి గురించి తెలిపామన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నవంబర్ 8న అల్లంపూర్ టు హైదరాబాదులో చేపడుతున్న విశ్వరూప మహాపాదయాత్ర మద్దతుగా మండలం నుంచి ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ దళిత సంఘ నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని మండల ఎంఎస్‌పి అధ్యక్షులు పల్లిపాకు నాగరాజు మంగళవారం తెలిపారు. అనంతరం జిల్లా ఎమ్మెస్పీ అధ్యక్షులు తురక అమర్నాథ్ గోడ పత్రికను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ విశ్వరూప మహాసభకు ప్రతి పల్లె నుండి భారీగా హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి సుండుపల్లి రవి,జయేంద్ర, వంశీ, మునిరాణి పాల్గొన్నారు.

మా భూములు మాకు ఇవ్వండి సారూ..!

తహశీల్దారుకు రెట్టపల్లి వాసుల వినతి

ప్రజాశక్తి -చిల్లకూరు: 'మా భూముల మాకు ఇవ్వండి సారూ...!' అంటూ చిల్లకూరు మండల పరిధిలోని నెల బలే రెట్టపల్లి గ్రామస్తులు మంగళవారం స్థానిక తహశీల్దారు శ్రీనివాస్ రావుకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి కలవారి కండ్రిగ రెవెన్యూ సంబంధించిన సర్వేనెంబర్ 4 5811 1213 లలో 50 ఎకరాలు మేము సాగు చేస్తున్నామని సదరు భూములకు తమకు పట్టాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ సమస్యపై తాము గ్రామం తరపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిశామని మా మా బాధలు చెప్పుకున్నామని కలెక్టర్‌కి ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మల సుబ్బమ్మ మంగళపూర్ చంద్రశేఖర్ బాలు పాక అంకమ్మ ఈతముక్కల అంకమ్మ అంకమ్మ సుమారు 50 మంది పాల్గొన్నారు.

టిడిపి నాయకుల సమీక్షా సమావేశం

ప్రజాశక్తి -వెంకటగిరి : 'భవిష్యత్ పై బాబు గ్యారంటీ' సమీక్ష సమావేశాన్ని వెంకటగిరి లోని ఎస్ఎల్ ఆర్ కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి డక్కిలి, బాలాయపల్లి, వెంకటగిరి మండలాల టిడిపి నాయకులు విస్తృత సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమన్వయ సమావేశంలో మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు బాధాకరమన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో వెంకటగిరి నుండి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణాని గెలిపించుకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును గెలిపించిన వారమవుతామని టిడిపి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఆమె సూచించారు. కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు వారి పరిధిలోని ఓటర్ల జాబితాను ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఉన్నారా? లేదా ఉంటే ఓట్లు ఉన్నాయా? పరిశీలించి లేని ఓట్లను నమోదు చేయించాలని, ఎవరైనా మరణించి ఉంటే వారి వాట్లను తొలగించాలని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ క్లుప్తంగా గమనించి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి టిడిపి పట్టణ అధ్యక్షులు గంగాధర్, రూరల్ అధ్యక్షులు పప్పు చంద్రమోహన్ రెడ్డి, డాక్టర్ మస్తాన్ యాదవ్, జల్లి రమణయ్య, పులుకులు రాజేశ్వరరావు, చెలికం భాస్కర్ రెడ్డి, సుధాకర్, నరసింహులు, మహిళా నాయకురాలు కౌసల్యమ్మ పాల్గొన్నారు.

రాష్ట్ర యోగా పోటీలకు జడ్పీ విద్యార్థులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్రస్థాయి యోగా పోటీలకు శ్రీకాళహస్తి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి మంగళవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు వెస్ట్ గోదావరి లో నిర్వహించే యోగా తరగతులకు మూడు రోజులు హాజరు కావాలన్నారు. దీనికోసం విద్యార్థులు మంగళవారం యోగ మాస్టర్ మోహన్ తో కలిసి వెస్ట్ గోదావరి బయలుదేరినట్లు ఆమె తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయ అంకుర సంస్థలకు గ్రాంటు పంపిణీ

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ వారి ఆర్ కేవివై రఫ్తార్ ద్వారా అమలవుతున్న అగ్రి బిజినెస్ ఇంక్యుబేటర్ ద్వారా మొదటి, రెండవ బ్యాచ్‌లకు చెందిన వ్యవసాయ అనుబంధ రంగాల అంకుర సంస్థలకు రెండవ విడతగా రూ. 63.80 లక్షల గ్రాంట్ పంపిణీ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపకులపతి డాక్టర్ శారద జయలక్ష్మి దేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ఈ నిధులను అందరూ సక్రమంగా వినియోగించుకొని అంకుర సంస్థల అభివృద్ధితోపాటు స్థానికంగా ఉద్యోగ అవకాశాలను పెంపొందించి దేశ ఆర్థిక పరిపుష్టికి తోడ్పాటు అందించాలని కోరారు. తమ తమ అంకుర సంస్థలను అభివృద్ధి పథంలో నడిపించి రాబోయే తరపు ఔత్సాహికులకు ఒక దిక్సూచిగా వెలుగొందాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి.రమణ, సమన్వయకర్త డాక్టర్ పి. బాల హుస్సేన్ రెడ్డి, అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ హెడ్ డాక్టర్ పీవీ సత్య గోపాల్, ఇంకుబేటర్ మేనేజర్ లక్ష్మీ తులసి, బిజినెస్ ఎగ్జిక్యూటివ్ సంతోష్, రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 23 మంది అంకుర సంస్థలు ఫౌండర్స్ పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజమే లక్ష్యం కావాలి

-ఐఓబి సీనియర్ మేనేజర్ శ్రీనివాస్

ప్రజాశక్తి- రేణిగుంట : ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా రేణిగుంట ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, తపస్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ముందు విద్యార్థుల చేత 'అవినీతి రహిత సమాజం మా లక్ష్యం' అనే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అవినీతి వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విద్యార్థులు అవినీతికి దూరంగా ఉండాలని, పాఠశాలలో ఉపాధ్యాయులు ఇంట్లో తల్లిదండ్రులు అవినీతిపై పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. ఐఓబి రిటైర్డ్ అసిస్టెంట్ మేనేజర్ జూలియన్ రాజు మాట్లాడుతూ మనదేశంలో పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్య అవినీతి అన్నారు. వీటిని రూపుమాపాలంటే యువతతోనే సాధ్యమని నేటి పిల్లలు రేపటి పౌరులన్నారు. అత్యాశ వల్లే అవినీతి జాడ్యం ఉందని మీరు అత్యాశకు పోకుండా ఉన్నదాంట్లో సంతృప్తి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఓబి సిబ్బంది భగవతి, విష్ణుప్రియ, గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం విష్ణువర్ధని, తపస్య పాఠశాల కరస్పాండెంట్ విక్రమ్ పాల్గొన్నారు.

విద్యార్థుల వద్ద ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐవోబి బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్

గృహ రుణాలకు రూ.150 కోట్లు కేటాయింపు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ప్రముఖ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వృద్ధి హోం ఫైనాన్స్ చిన్న తరహా గృహ నిర్మాణాల కోసం 150 కోట్ల రుణాలను అందించనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు, ఎండి సుంకు రాం నరేష్ తెలిపారు. తిరుపతిలోని విలేకరులతో మాట్లా డుతూ బిఎఫ్ఎస్ఐ, ఎఫ్ఎంసిజి రంగాలలో 25 ఏళ్లకు పైగా విశేష అనుభవం కలిగిన బెంగళూరు కేంద్రంగా వృద్ధి హోమ్ ఫైనాన్స్‌ను 2022లో ప్రారంభించామన్నారు. చిన్న తరహా గృహ రుణాలను అందించేందుకు, వ్యాపారాన్ని మరింతగా పెంచుకునేందుకు సిరీస్ ఏలో భాగంగా ఎలివేషన్ క్యాపిటల్ నుండి రూ.150 కోట్లను సమీకరించినట్లు తెలిపారు. ఈ సేకరించిన నిధులతో వ్యాపారాన్ని మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం, సాంకేతికతను బలోపేతం చేయడం, రాబోయే బ్రాంచ్‌ల్లో మౌలిక వసతులు, ఉద్యోగ కల్పన కోసం ఉపయోగిస్తారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతి, కర్నూలు, నెల్లూరు, హిందూపురం, మదన పల్లె, అనంతపురం, ధర్మవరం, కర్నాటకలోని బెంగళూరు, హొసకోట్, నేలమంగళ, చందాపుర, కెంగేరి, బంగారుపేట, చిక్క బల్లాపుర, మైసూర్, మద్దూర్, తుమకూరు, బీదర్, హుబ్లీ, బెలగావి, గుల్బర్గా పట్టణాల్లో ఇరవై శాఖలను వృద్ధి హోమ్ ఫైనాన్స్ కంపెనీ ప్రారంభించిందన్నారు. 'ఏడాది లోనే వందలాది మంది వినియోగదారులకు సగటున రూ. 8-10 లక్షల పరిమాణంతో గృహ రుణాలను పొందడంలో సహాయం చేసిందనితెలిపారు. చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో చిన్న తరహా వేతన దారులకు, స్వయం ఉపాధిదారులకు రుణాలు పొందడం కష్టంగా ఉంటుంది, వారి సొంతింటి కళను నిజం చేయటానికి వృద్ధి కట్టుబడి ఉంద న్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మిధుల్ ఆరోరా, సందీప్ అరోరా, సునీల్ మొహత పాల్గొన్నారు.

డాక్యుమెంటు పోయినది

నా క్లయింట్ తేది. 11-10-2023 ఉదయం 11.20 గం॥ని॥లకు షేర్ ఆటోలో గూడూరు నుండి గొల్లపల్లి గ్రామం వెళ్ళుచుండగా డాక్యుమెంట్ నెం. 1596/2016 తేది. 23/10/2023 (నాయుడుపేట) దారిపోయినది. దొరికిన యెడల అందించగలరు.
Sanna Reddy Mohana,
W/o Prasad Reddy, Gollapalli Village,
Vakadu Mandal, Tirupati District.
D.S. CHAITHANYA, DCE., LL.B.,
ADVOCATE, Gamallapalem, Gudur,
Cell No. 7702818764.